

# నడక నేర్చినవాడు

*

శ్రీ కొండి వెంకటరత్నం

వెన్నెల చాలా తీవ్రంగా కురుస్తోంది.

దానికి వెన్నెలని గుర్తించే స్థితిలో లేడు సుబ్బారావు.

రాత్రి ఏడు గంటలు దాటింది. దాని ప్రశాంతత వెన్నెల ఆవరించిన శూన్యాన్ని గాఢం చేస్తోంది.

బస్టాండులో — తన ఆలోచనలతో తను పోట్లాడుకుంటూ నిలబడ్డాడు సుబ్బారావు. దాదాపు గంటనుంచి అక్కడే అలాగే నిలబడి వున్నాడు.

నల్లని మనిషి కావడంచేత సుబ్బారావు పీడవుగా కనిపిస్తున్నాడు. నలుపూ తెలుపూ కాని ఒంటి రంగు, నలిగిపోయి మాసిపోయిన ఇజారూ, చొక్కా, చెదిరి నుదురు మీదికి జారుతున్న నువ్వుటి వెంట్రుకలు, మనిషి నిస్సత్తువగా వున్నాడు. నెత్తిమీద పడుతున్న కోరికల్ని తీర్చుకోలేనివాడు తొలగించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా— చూపుడువ్రేలితో మాటిమాటికీ నుదుటి మీద జుత్తును పైకి తోసుకుంటున్నాడు. కళ్లు—నిరసంగా, బరువు జీవితానికి ప్రతిరూపంలా వున్నాయి. ఎండగా లేదు గనక, చెప్పులు లేని అతని పాదాలు కన్నీళ్లు కార్చడంలేదు.

'బాబూ...'

ఒక ముసలి ముష్టివాడు సుబ్బారావు ఎదురుగా నిలబడ్డాడు. చేతిలో కర్రతో పడిపోకుండా ఊతచేసుకుంటున్నాడు. మరో చేతిలో ఉన్న డబ్బుల్ని గలగల్లాడిస్తూ ముందుకి చాపాడు.

ఒక్కక్షణం సుబ్బారావు వాడి వైపు చూశాడు. జేబులో చెయ్యి పెట్టాడు. [illegible] పైసలు నాలుగంకాక జేబులో మిగిలిన రెండుపైసలు బయటకు తీసి ముష్టివాడి చేతిలో పడేశాడు. దండంపెట్టి, సుబ్బారావుని తన భాషలో దీవించుకుంటూ ముష్టివాడు టకటకా కర్ర చప్పుడుతో సాగిపోయాడు.

ఆలోచిస్తూ మిగిలిపోయాడు సుబ్బారావు. ఇంటికి వెళ్లాలి. ఎలా చేరుకోవాలో అతనికి తెలియడం లేదు. ఇప్పుడు—ఏడు మైళ్ల ఇవతల ఈ బస్ స్టాండులో వున్నాడు. ఈ రాత్రి— ఏ బంధువులూ లేని ఈ పట్టణంలో నిలబడ్డాడు. ఏడు మైళ్లు! ఎలా వెళ్లాలి?

గొప్ప చేనేత చీరలకి పుట్టిల్లే అయినా సుబ్బారావు చేరవలసిన ఊరు చాలా చిన్నది. పగలగొడుతున్న [illegible] విస్తరించి [illegible] చిన్న ముక్కలాగ ఏకాంతంగా విశాలమైన సముద్ర తీరంలో వుంది ఆ వూరు. అక్కడికి వెళ్లాలన్నా, రావాలన్నా అన్నీ బస్సౌకర్యాలే. రెండు మూడు గంటలకి ఒకసారి గాని పట్టణంనుంచి బస్ వుండదు. రాత్రి ఎనిమిది గంటలతో బస్సులన్నీ ఆఖరు. ఒక్కొక్కరోజు ఒకటో అరో రిక్షాలుంటాయి. కాని అవి పది గంటలకే వెళ్లిపోతాయి.

సుబ్బారావుకి ఇలాంటి సమయాల్లోనే తన గుమాస్తాగిరిమీదా, జీవితం మీదా అసహ్యం కలుగుతూ వుంటుంది.

నెలాఖర్లు చాకిరీ చేస్తే ధాన్యం మిల్లువాళ్లు సుబ్బారావుకి తొంభై రూపాయలిస్తారు. అతనికీ, కమలకీ, ముగ్గురు పిల్లలకీ ఆ తొంభై రూపాయిలూ తిండి పెడుతున్నాయి.

ఈ రోజు మధ్యాహ్నం మిల్లు పని మీద పట్టణానికి వచ్చాడు సుబ్బారావు. ఎవరో ఒక పెద్ద రైతు దగ్గర పెద్ద మొత్తంలో ధాన్యం నిలవ వున్నాయని లోపాయికారీగా తెలిసింది. వాకబు చేసుకు రమ్మని యజమాని పంపాడు, బస్ ఛార్జీలుమాత్రం యిచ్చి. సుబ్బారావు వచ్చేసరికే నాలుగు గంటలయింది. ఎడ్రసు ప్రకారం వెతుక్కుంటూ ఆ మోతుబరి రైతుని గంట తర్వాత కలుసుకున్నాడు. ఆ రైతు ధాన్యం అన్నీ రెండు మైళ్ల అవతల పొలంలోనే జాగ్రత్తగా భద్రపరిచాడు. పైన చిన్న పశువుల కొట్టం— దిగువున వెయ్యి బస్తాలు నిలువ చేసే భూగృహం! ఆ గదినిండా ఉన్న సరుకుని చూశాక, దేశానికి తిండికొరత ఎందుకొచ్చిందో బోధపడింది సుబ్బారావుకి. సరుకు నాణ్యత చూసుకుని బేరసారాలు మాట్లాడుకునేసరికి పొద్దు నలుపులోనికి పోతోంది. తొందరగా తిరుగు ప్రయాణమయ్యాడు. ఆ గతుకుల రోడ్డు మీద తడుముకుంటూ నడుస్తున్నప్పుడు సుబ్బారావుకి ఒక సందేహం వచ్చింది— 'ఆయన గారు అంత రహస్యంగా దాచిన స్థలం నాలాటివాడికి ఎందుకు చూపించినట్లు?' అని. ఈ సందేహం తీరలేదు. 'బహుశా ఈ ప్రభుత్వం అంటే నాకు భయం లేదు. నువ్వు చెప్పినంత మాత్రంతో నాకేం పోదు — అనే ధీమా ఆయన కుందేమో?' అని సరిపెట్టుకున్నాడు. దేశాన్ని కడిగిన ముత్యాలరాసిలా తయారు చెయ్యాలనే కోరిక తనలాటి వాడికి పెట్టదని తనని తానే జోకొట్టుకున్నాడు. బస్ దాటి పోతుందనే భయం వెన్ను తట్టేసరికి ఆలోచనల్ని దూరంగా తోసేసి త్వర త్వరగా నడవడానికి ప్రయత్నించాడు.

చివరికి బస్ స్టాండ్ చేరుకున్నాడు సుబ్బారావు. అప్పుడే ఎనిమిది గంటల బస్ వెళ్లిపోయిందిట! అతని ప్రాణం ఉసూరుమంది. రెండు మైళ్ల గతుకుల్లో, చీకటిలో కాళ్లు విరుచుకుని నడిచి వొచ్చాడు. బస్ దాటిపోయింది. బరువుగా నిట్టూర్చాడు. తనకి దాపురించిన ఈ మిల్లు పనిమీద విసుక్కున్నాడు. ఇంక రిక్షా తప్ప గత్యంతరం లేదు. స్టాండులో ఒకటే రిక్షా వుంది. తను రిక్షా ఎక్కలేడని అతనికి ముందే తెలుసు. అయినా రిక్షావాణ్ని అడిగాడు.

'ఏటి బాబియ్యాల కొత్తగడుగుతారు! మూడ్రూపాయలేగా! ఎక్కండి బాబూ— రాకెట్టులాగ లక్కుపోతాను' అన్నాడు రిక్షావాడు.


సుబ్బారావు జేబులో చెయ్యి పెట్టాడు. రిక్షావాడి ముఖంలోకి ఒకసారి చూసి కిళ్లీ బడ్డీవైపు నడిచాడు.


'ఏంబాబూ రారేటి?' రిక్షావాడికేక సుబ్బారావు వీపుకి వినిపించింది. మౌనంగా తల ఆడించి ముందుకి నడిచాడు. ఆలోచిస్తూ కిళ్లీ బడ్డీదగ్గర మూడు నిముషాలు నిలబడ్డాడు. చుట్టూ చూస్తున్నాడు. రిక్షావాడికి బేరం వొచ్చింది. ఎవరో ముగ్గురు — జేబులు [illegible] వున్నవాళ్లు ఆ రిక్షాలో వెళ్లిపోయారు. సుబ్బారావు చూస్తూ ఉండిపోయాడు. తన నిస్సహాయతని, దురదృష్టాన్ని చూస్తూ మిగిలిపోయాడు.

'ఏం కావాలండీ?' కి[illegible]గింది.

ఒక నిట్టూర్పుతో ఆలోచన దూరంగా గెంటేస్తూ సుబ్బారావు సిగరెట్లు కొన్నాడు. అక్కడే వున్న త[illegible] ఒకటి వెలిగించుకున్నాడు. [illegible] భద్రంగా జేబులో దాచుకున్నాడు.

దేహపుష్టికి ఆరోగ్యానికి
గుండిత-డీ గోపాలాచార్యులవారి
**జీవామృతం**
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

"నేషనల్ పానా సోనిక్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్, నెలకు రు. 5/— వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతి పట్టణానికి, గ్రామానికి పంపగలము. దీని ధర రు. 165/— వెంటనే వ్రాయండి.
TOSHI SALES (19)
P. B. 690 New Delhi-1-



చెన్సా
వాడండి
DZ1613ATG


# నడక నేర్పినవాడు

వెళ్ళిపోయింది, రిక్షా వెళ్ళిపోయింది — ఇప్పుడేం చెయ్యాలి ? సిగరెట్ పీలుస్తూ సుబ్బారావు నిలబడే ఉన్నాడు.

* * *

దారిలేని సుబ్బారావు దారికోసం వెతుక్కుంటూ నిలబడ్డాడు. అతనికోసం కాలం ఆగడం లేదు. పదిగంటలైంది. ఆందోళనతో తన కోసం ఎదురుచూస్తూ ఇంట్లోకి వీధి గుమ్మంలోకీ తిరుగుతున్న కమల అతని మనస్సులో కదిలింది. 'ఏమీ కంగారు పడకు. వచ్చేస్తున్నాను కమలా. నువ్వు భోజనం చేసెయ్యి. నాకోసం చూడకు. పిల్లలు నిద్రపోయారా? నాకోసం పేచీ పెడుతున్నారా!...ఎలాగ చెప్పను నా జేబులో ఎంత డబ్బుంటుందో నీకు తెలియదూ? షావుకారు రూపాయే ఇచ్చాడు. బస్సులు మనకోసం ఆగుతాయా నీ వెర్రిగాని. ఒక్క పదినిముషాలు ముందుగా వాస్తే ఈపాటికి నీదగ్గరే ఉండేవాణ్ణి...' సుబ్బారావు, లోలోపల కమలతో మాట్లాడుతున్నాడు. ప్రశ్నలు అడుగుతున్నాడు— జవాబులు ఊహించుకుంటున్నాడు. రవ్వంత తృప్తి, కొండంత అశాంతి పొందుతున్నాడు.

కీళ్ళిబడ్డీ మూసేసి కొట్టువాడు ఎప్పుడు వెళ్ళిపోయాడో సుబ్బారావుకి తెలియలేదు. కాలం నడిచిపోతూంది — ఎంతవరకూ నడిచిందో తెలియడం లేదు.

మొదటి ఆట సినిమా వదిలేసినట్టున్నారు: అప్పటివరకూ ఉన్న నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ సైకిలుగంటలు, రిక్షా మువ్వలు, అర్థాలు తెలియని మాటలతో మనుష్యులు — కోలాహలంగా వుంది. సైకిలు మీద సినిమాకి వచ్చిన, తన ఊరిమనిషి యెవరైనా కనిపిస్తాడేమోనని ఆశగా, ఆత్రంగా ఎదురుచూస్తున్నాడు సుబ్బారావు. ఎన్నో సైకిళ్ళు అటూ యిటూ వెళ్ళిపోతున్నాయి. తన ఊరివెంపుమాత్రం ఏ ఒక్కటీ తిరగలేదు.

నెమ్మదినెమ్మదిగా జనం వల్చబడిపోయారు; కోలాహలం ఆగిపోయింది. రోడ్డు యించుమించు మళ్ళీ నిర్మానుష్యమైపోయింది.

వెన్నెల తీవ్యగా కురుస్తున్నట్టు సుబ్బారావుకి తెలియడం లేదు. వేడిగా నిట్టూర్చాడు. జేబులోంచి రెండో సిగరెట్ తీసి, ఉన్న ఒక్క అగ్గిపుల్లతోనూ వెలిగించుకున్నాడు. తన జీవితంమీద మరోసారి అసహ్యం కలిగింది. చంద్రమండలానికి సైతం వెళ్ళిపోగలుగుతున్న ఈ రోజుల్లో నాకో సైకిలు — కనీసం ముసలి సైకిలైనా లేకపోవడం ప్రపంచ పురోభివృద్ధికి సహ్యమేనా...! ఐనా నా దురదృష్టానికి ప్రపంచం ఏం చేస్తుంది...? నా లాంటివాళ్ళు, నా కంటె తక్కువవాళ్ళు ఎన్ని కోట్లమంది వున్నారో...!' సిగరెట్ పీలుస్తూ ఆలోచిస్తూ నిలబడే ఉండిపోయాడు సుబ్బారావు. ఏంచెయ్యాలి? ఈ రాత్రి ఎక్కడ పడుక్కోవాలి? ఆత్మారాముణ్ణి ఎలా నిద్రపుచ్చాలి? — అన్నీ ప్రశ్నలే నేటికీ సమాధానాలు లేవు. ఊహు — ఏలాగైనా ఈ రాత్రి ఇంటికి చేరిపోవాలి. నడక తొందర చేయాలి. పరిస్థితులు [illegible]. వెర్రివాడిలా నవ్వుకుంటూ, నడుస్తున్నాడు.

దూరంగా ఎక్కడో కారు చప్పుడు వినిపిస్తోంది.

'ఆ కారు నా కోసం ఆగి, నన్ను ఎక్కించుకుని మా ఇంటిముందు దింపితే ఎంత...ఆహా...ఆ కారు నాదే. పెట్రోలు కోసం డ్రైవరు తీసుకెళ్ళాడు. వచ్చేస్తున్నాను. ఇప్పుడు ఆ కారు రాబోతోంది.'

కారు వస్తోంది. తెల్లటి పొడవైన కారు. [illegible] ఐదు గజాల దూరంలో సున్నితంగా నిలబడింది. ఇంజను ఆగింది. సుబ్బారావు ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఏవో మాటలు వినిపిస్తున్నాయి.

కారు నిలబడిన మాట నిజమే —. కాని విచిత్రంగా మాత్రం కాదు. సుబ్బారావుని కారు గమనించనే లేదు. ఒక జంట కారులోంచి దిగింది. కారులో వున్న మరో జంటతో ఏదో మాట్లాడుతూంది. కారులోకి పరిశీలనగా చూశాడు. ఎవరు ...? స్టీరింగ్ ముందు విశ్వపతే ...? అవును విశ్వపతి...! ప్రక్కన అతని భార్య. సుబ్బారావుకి ఆనందం కలిగింది. ఆశ అంకురించింది.

విశ్వపతి తన ఊరివాడే. డబ్బులోంచి పుట్టాడు. డబ్బులోనే పెరిగాడు. డబ్బుకి

టానికి ఖర్చిరిచ్చి పెంచుతున్నారు. వాళ్ళది ఇల్లు కాదు — పెద్ద భవనం. అతని స్థిర నివాసం స్వగ్రామమైనా కాని కాకినాడలో నాలుగు మేడలున్నాయి. మూడు కంపెనీల్లో పెద్ద వాటాలున్నాయి, రెండు కార్లున్నాయి, దానికి తగినంత వర్తకవ్యాపారం వుంది, అందం వుంది, ఆరోగ్యం వుంది, అందమైన భార్యవుంది. విశ్వపతికి లేని దేమిటో సుబ్బారావుకి ఎప్పుడూ అర్థం కాదు.

కారు దిగిన జంట కారుకి నమస్కరించి నెమ్మదిగా వెనక్కి సాగిపోయింది. కారు స్టార్టయింది. సమయం కోసం ఆగివున్న సుబ్బారావు చటుక్కున చెయ్యి పైకెత్తి నాలుగంగల్లో కారుముందు నిలబడ్డాడు. కారు కదలడం లేదు గాని బుల్‌డాగ్‌లాగ ఇంజను గుర్రుమంటూంది. విశ్వపతి బయటకు చూశాడు. వెన్నెట్లో నిలబడిన సుబ్బారావు వినయంగా నమస్కరిస్తూ కనిపించాడు. ప్రతి నమస్కారంగా తల ఆడించాడు విశ్వపతి. కారులోవున్న గుడ్డి వెలుగులో విశ్వపతి ముఖం నల్లగా ముడుచుకోవడం సుబ్బారావుకి కనిపించింది.

'విశ్వపతీ...వి...విశ్వపతిగారూ నమస్కారం. నె...నేనూ ... సుబ్బారావుని... మరిచిపోయారా?' తడబడుతూ అడిగాడు

'ఊఁ? ఏమిటికథ ? త్వరగా చెప్పు' విసుగుని దాచుకోవాలనే ప్రయత్నం కంఠంలో కనిపించింది.

సుబ్బారావు ఒక్కక్షణం సందేహించాడు నీళ్ళలో పడ్డాక గజగజలాడితే లాభం లేదనుకున్నాడు.

'ఈవేళ మిల్లు పనిమీద ఈ ఊరు వచ్చాను. పని పూర్తయ్యేసరికి పొద్దుపోయింది. ఆఖరి బస్ దాటిపోయింది. దారిలేక ఇక్కడే...' సుబ్బారావు వాక్యం పూర్తి చెయ్యలేదు. వద్దనుకున్నా అతని గొంతులోంచి [illegible] ఒంటరి నక్షత్రం లాగ దైన్యం వినిపించింది.

విశ్వపతి గట్టిగా నవ్వాడు. ఆ నవ్వుకి అర్థం ఏమిటో తెలుసుకునే లోపునే అన్నాడు— 'అదేమిటోయ్ పిచ్చివాడా! దారి లేకపోవడమేమిటి! విశాలంగా—నల్లగా—నున్నగా ఎంత వెడల్పాటి తారురోడ్డు వుందో చూడు!' మళ్ళీ నవ్వాడు.

సుబ్బారావు ముఖం పాలిపోవడం కారులో ఉన్న అతని భార్య గమనించింది.

'ఏం—రిక్షాల్లేవూ?' నవ్వుతూనే — విశ్వపతి:

అడిగాడు విశ్వపతి. నిర్లిప్తంగా చూస్తున్న సుబ్బారావు తల ఆడించాడు.

'ఏమీ అనుకోను సుబ్బారావు—కారులో నేను ఒంటరిగా లేను.' అన్నాడు

సుబ్బారావు అలాగే చూస్తున్నాడు. కాని ఏదీ కనిపించడం లేదు.

'ఏమండీ.' నెమ్మదిగా అతని భార్య పిలిచింది.




పనామా బ్లేడ్లు క్షౌరము ఆనందదాయకం చేయును: వానితో చేసికొన్న క్షౌరములు మరువరానివి. అవి మీకు ఉత్సాహకరమైన చక్కని క్షౌరముల నిచ్చును.

'ఏం పద్మా?'

'పాపం...కారు ఖాళీగానే వుంది కదా.'

'నీకు తెలియదు పద్మా. నేను ఒక మాటన్నానంటే దానికి తిరుగు లేదు అంతే.'

కారు నెమ్మదిగా ముందుకు కదిలింది. 'సారీ సుబ్బారావ్ – నెక్స్ట్ టైం బెటర్ లక్.' విశ్వపతి గొంతు వెళ్లిపోతున్న కారులోంచి వినిపించింది సుబ్బారావుకి.

'సుబ్బారావు చాలాసేపటికిగాని తేరుకోలేదు. అతని ముఖంమీద, కారువేసిన రోడ్డు బూడిద ఫకాల్న నవ్వింది. కోపము, దుఃఖము అతని గుండెల్లో ఉప్పెలు వాయిస్తున్నాయి. విశ్వపతిని నమిలి మింగెయ్యాలన్నంత కసి; భోరున ఏడవాలనిపించేంత గుండెబరువు అప్పటికే విశ్వపతి చాలదూరం వెళ్లిపోయాడు; గట్టిగా ఏడుద్దామనుకుంటే తను అరణ్యంలో ఉండిపోయాడు. ఏమీ చెయ్యలేని నిస్సహాయతవతో చివరికి దీర్ఘంగా, బరువుగా నిట్టూర్చాడు సుబ్బారావు తన చిరుగుల చాలా జీవితంమీద మరోసారి అసహ్యం కలిగింది. విరక్తి కలిగింది.

చచ్చిపోదా మనుకున్నప్పుడు మరోసారి ఆలోచించుకుంటున్నాడు గనక సుబ్బారావు యింకా బతుకుతున్నాడు.

'ఒరేయ్ పిచ్చి సుబ్బారావ్—విశ్వపతి నన్ను ఆహ్వానించి కారెక్కించుకుంటాడని ఎందుకనుకున్నావ్? నీకూ వాడికీ ఏమిటి సంబంధం? నువ్వేమైనా మేయరువా? చైర్మన్‌వా? పంచాయతీబోర్డు ప్రెసిడెంటువా? మినిష్టరువా? మిల్లు యజమానివా? నీకూ వాడికీ ఏమిటి అనుబంధం? గతం అంతా మరిచిపోయావా? నిన్ను ఆదరిస్తాడని ఎలా అనుకున్నావ్? వాడు నీకు అందని దానిమ్మపండని మరిచిపోయావు. చాలురా — నీకి అవమానం చాలా? వాడికారేగాని నీకు మరొకటి పౌరక లేదు! అంతగా నీకు ఇంటికి వెళ్లాలంటే కాళ్లు లేవా? ఎందుకురా అవమానం భరిస్తావ్? నడవలేకపోతే వెళ్ళు.

అరుగుమీద తెల్లారేదాకా నిద్ర... కమలని, కుర్రాళ్లనీ తలుచుకుంటూ ఇంట్లోనే ఉన్నాననుకుని తృప్తిపడు. ఉదయం లేచి ఎనిమిదిగంటల బస్‌లో

# నడక నేర్పినవాడు

అఘోరించు, సిద్ధంగా వొండిపెట్టుకున్న మీ షావుకారు చీవాట్లు కడుపు నిండా భోంచెయ్యి.'

సుబ్బారావు తనలో తనే మాట్లాడుకుంటున్నాడు. ఆత్రుతగా ఎదురుచూస్తున్న కమల మళ్లీ కనిపించింది. ఆమె కళ్లలో నిలిచిన కన్నీళ్లు కనిపించాయి. 'ఇంకా భోజనం చేసి ఉండదు. చంటాడు నాదగ్గరేగాని అన్నం తినడు' నిద్రలో కూడా వెక్కివెక్కి పడుతున్న కుర్రాడూ కనిపించాడు.

'వెళ్లాలి — ఎలాగైనా ఈ రాత్రి ఇంటికి వెళ్లిపోవాలి' దృఢంగా నిశ్చయించుకున్నాడు సుబ్బారావు. ప్రయాణసాధనాల కోసం అతను ఎదురు తెరవదల్చుకోలేదు. ఈ అడవిలో అతనికి ఉండాలని లేదు. అతని కాళ్లు అప్రయత్నంగా కదిలాయి.

వెన్నెల తియ్యగా కురుస్తున్నట్టు ఇప్పుడూ తెలియడం లేదు సుబ్బారావుకి. విశ్వపతి తనని కారెక్కించుకుంటే ఈ పాటికి ఇంట్లో ఉండేవాడు. నిట్టూర్చాడు.

'ఇలా నడిస్తే తెల్లవారేసరికైనా యింటికి వెళ్లలేకపోను' అనుకుంటూ నడుస్తున్నాడు.

ఏడు మైళ్లు! విశ్వపతి చెప్పినట్టు తారురోడ్డు నలగా, సన్నగా, పొడవుగా పరుచుకుని వుంది. అతని కాళ్లు రోడ్డుని వెనక్కి నెట్టేస్తున్నాయి. మనసు గతాన్ని ముందుకు తెచ్చుకుంటుంది!...

* * *

ఎలిమెంటరీ స్కూలు మాస్టారు—వెంకటేశ్వర్లుగారికి నలుగురు ఆడపిల్లల తరువాత పుట్టిన కొడుకు సుబ్బారావు. సుబ్బారావు కాస్త ఎదిగేసరికే కూతుళ్లకు పెళ్లిళ్లు చెయ్యడం పూర్తయిన మాస్టారి నడుము 'న'లాగ ఒంగిపోయింది. ఐనా సంసారాన్ని ఈడ్చడం అయనకి తప్పలేదు.

ఎలిమెంటరీస్కూల్లో చదువుకునేప్పుడు విశ్వపతి సుబ్బారావుతో సౌమ్యంగా వుండేవాడు, అప్పట్లో అతని ఖరీదైన దుస్తుల్ని, బంగారు ఛాయనీ చూసి అలాంటివి తనకు లేనందుకు సుబ్బారావు ఎక్కువగా దుఃఖించేవాడు. 'ఇవన్నీ ఎలా వొచ్చాయిరా?' అని సుబ్బారావు అడిగితే—

'ఏమో, నీకు లేవా?' అనేవాడు విశ్వపతి. అలాంటివన్నీ నాన్నడిగి కొనుక్కోవాలను కునేవాడు. ఒక్కొక్కసారి పేచీపెట్టి దెబ్బలుకూడా తినేవాడు.

మనిషి ఎదిగేకొద్దీ జీవితాలకు అర్థం చేసుకునే శక్తిని సంపాదించుకున్నాడు సుబ్బారావు. బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం సంపాదించుకుంటే బ్రతుకు దర్జాగా వెళ్లిపోతుందని కలలు కనేవాడు.

స్కూలంతటికీ ఎప్పుడూ సుబ్బారావే మొదటివాడు. అది విశ్వపతికి ఈర్ష్య కలిగిస్తుందని అతనెప్పుడూ అనుకోలేదు. విశ్వపతి నెమ్మది నెమ్మదిగా తయారైపోయాడు. జరిగిపోయాడు. తన మిత్రుల్ని పోగేసి వీలయినప్పుడల్లా సుబ్బారావుని ఏడిపించాలని చూసేవాడు. ఆటల్లో అన్యాయంగా ప్రవర్తించడం—తనదే న్యాయమని మొండిగా మిత్రుల బలంతో వాదించడం, ఆనందించడం. ఇలాంటి సంఘటనలు తరుచు జరగడంతో సుబ్బారావు కూడా విశ్వపతికి ఎడంగా జరిగాడు. ప్రత్యర్థిగా విశ్వపతి అతనికి మరి దగ్గరయ్యాడు.

ఒకరోజు ఒంటరిగా స్కూలు నుంచి యింటికి వస్తున్నాడు సుబ్బారావు. ఓ సందులో పదిమంది కుర్రాళ్లు నిలబడి ఏదో మాట్లాడుకుంటున్నారు. వాళ్ల మధ్య విశ్వపతి ఉన్నాడు. సుబ్బారావు తల వంచుకుని వాళ్లని దాటి వెళ్లిపోతున్నాడు. హఠాత్తుగా వదిమందీ అతన్ని చుట్టుముట్టారు.

'ఏరా, మొన్న అప్పారావుదగ్గర నన్ను తిట్టావుట? ఒళ్లు కొవ్వెక్కిందా?' సుబ్బారావు చొక్కా గట్టిగా పట్టుకొని రెట్టిస్తూ అడిగాడు విశ్వపతి.

'ఎవరు నీకు చెప్పింది?' 'చొక్కా మర్యాదగా వొదులు.' అంటూ సుబ్బారావు విదిలించుకున్నాడు. అంతే — పది మందీ అతనిమీద పడ్డారు. ఒంటరి సుబ్బారావు ఒంటినిండా వాళ్ల దెబ్బలు తిన్నాడు.

ఈ పౌరుషం ఎందుకో సుబ్బారావుకి అర్థం కాలేదు. మర్నాడు హెడ్మాస్టరు కి చెప్పాడు. తిరిగి అతనికే చివాట్లు 'నువ్వేదో అంటేనే గా వాళ్లు కొట్టేది తార్రా నిన్ను?' ... ఇప్పుడూ ఇలాంటి ఫిర్యాదులు తెస్తే అని మందలించాడు. దెబ్బలు తిని విశ్వపతి అంటే

'ఆయనకీ భయమే మరి! సుబ్బారావు లోలోపల కుళ్ళి కుళ్ళి ఏడిచాడు.

రోజులు గడుస్తున్నాయి. క్లాసులో ఎప్పుడూ బండగా ఉండే విశ్వపతి, సుబ్బారావుతోపాటు మెట్లు ఎక్కుతున్నాడు.

* * *

సుబ్బారావుకి మాలతంటే చాలా ఇష్టం. మాలతి తనగురించి ఏ అభిప్రాయంతో ఉండేదో అతనికి తెలియదు. ఆప్యాయంగా తనే పలుకరించేది. ఒకే వీధి కావడం వల్ల తెలియనివి తనచేత చెప్పించుకొనేది. అక్కడా సుబ్బారావుకి విశ్వపతి ఎదురయ్యాడు. మాలతికి ప్రేమలేఖలు రాసేవాడు. నెమ్మదిగా ఆమెతో స్నేహం చేశాడు. ఆమెను ఎలా ఆకర్షించాడో తెలియదు. మాలతి సుబ్బారావుని మరచిపోతోంది. మాలతి, విశ్వపతుల పేర్లు గోడలెక్కాయి. దానికి కారణం సుబ్బారావనే వదంతి పుట్టింది. మళ్ళీ గొడవ జరగలేదు కాని విశ్వపతి చూపులు చాలా సూదిగా మారాయి. 'సుబ్బారావ్ — మాలతిని మరిచిపో. ఆమె నీకు దక్కదు. మాలతికి దగ్గరగ వచ్చావో — జాగ్రత్త. ఇదే నీకు ఆఖరు' చిన్న కత్తి చూపిస్తూ ఒకసారి హెచ్చరించాడు విశ్వపతి. ఆ రోజే సుబ్బారావు మాలతి మనసు తెలుసుకోడానికి ప్రయత్నించాడు. 'నన్ను మాలతి ప్రేమిస్తే — ఈ విశ్వపతినే కాదు ప్రపంచం అంతటినీ ఎదిరిస్తాను' అనుకున్నాడు. 'హాయి అమాయకుడా! నిన్ను నేను ప్రేమిస్తున్నానని ఎలా అనుకున్నావయ్యా?' అంది మాలతి. అంతే — ఆనాటి నుంచి మాలతికి దూరమయ్యాడు.

స్కూలుఫైనల్ పరీక్షలు దగ్గర పడ్డాయి. సుబ్బారావు జాగ్రత్తగా చదువుతున్నాడు. మనసుకి తగిలిన దెబ్బలన్నీ మరిచిపోడానికి ప్రయత్నిస్తూ భవిష్యత్తుకి పూలబాటకోసం శ్రద్ధగా చదువుకున్నాడు. అదే సమయంలో మరోదెబ్బ. తండ్రి వెంకటేశ్వర్లుగారు హఠాత్తుగా చనిపోయారు. ఈ దెబ్బ సుబ్బారావు గుండెను పిండేసింది. అతను ఒంటిగా మిగిలిపోయాడు. అక్కడెవరికీ అతన్ని ఆదుకొనే పాటి స్తోమతు లేకపోయింది. చదువు మూల పడింది. పరీక్ష పోయింది. ఆ సంవత్సరమే విశ్వపతి ప్యాసయ్యాడు. ఎలా ప్యాసయ్యాడో సుబ్బారావుకి చాలారోజుల తర్వాతగాని తెలియలేదు. డబ్బు దండిగావుంటే మార్కులు కూడా పడతాయట! విశ్వపతి, తరువాత బి. ఎ. కూడా ప్యాసయ్యాడు.

చదువుకు స్వస్తి చెప్పిన సుబ్బారావుకి విధిగా కడుపుకోసం తడుముకోవలసి వచ్చింది. అప్పుడే ధాన్యం మిల్లులో గుమాస్తాగా చేరాడు.

ఆటల్లోనూ, చదువులోనూ, ప్రేమలోనూ — జీవితం అంతటిలోనూ విశ్వపతి ముందు సుబ్బారావు వోడిపోయాడు. విశ్వపతి చాలా ఎదిగాడు — మేడలు, షేర్లు, కార్లు, భార్య! ఇంకా ఎదుగుతున్నాడు. సుబ్బారావు తన చుట్టూ వున్న మెట్లన్నీ దాటలేక అందులోనే ఉండిపోయాడు.

* * *

తనకు తెలియకుండానే మెట్లున్నీ నడిచాడు సుబ్బారావు. అతని మనసు ఇప్పుడు కాస్త స్థిమితపడింది. విశ్వపతి మీద కోపంగాని, తన జీవితంమీద అసహ్యంగాని ఇప్పుడతనిలో లేవు. 'విశ్వపతి లాంటి వారితో నేను సరిగెతలేను. కాని నా చుట్టూ తృప్తిని పేర్చుకుంటేనే తప్ప ముందుకి నడవలేను' అనుకుంటూ నడుస్తున్నాడు. కమల అతని కళ్ళముందు నిలబడింది. గుమ్మం పట్టుకుని వీధిలోకి చూస్తుంది. 'వస్తేస్తున్నాను కమలా'



తెలుసుకోకుండా పైకే అనేశాడు. నడకవేగం హెచ్చించాడు.

*

కమల! పెళ్ళయిన కొత్తలో యెంత అందంగా వుండేది! పిల్లలు పుట్టుతూంటే ఆదాయానికి ఖర్చులు ఎక్కువై ఆరోగ్యం సరిగా లేకపోవటం వల్ల. శరీరం పాడైపోయింది. చిక్కిపోయి — చిక్కిపోయినా నవ్వుతున్నప్పుడు సొట్టలు బుగ్గలపైనే ఉన్నాయి. అలా నవ్వుతున్నప్పుడు ఆమె కళ్ళల్లో ఏదో వింత కాంతి సుబ్బారావు గుండెల్లో వేయి వీణల మధుర నాదాన్ని సృష్టించి శరీరాన్ని పులకరింప చేస్తుంది కమలని చూస్తున్నా కలుసుకున్నా ఆ నాటికీ సుబ్బారావు మతిపోయి ఆ తన్మయంలో మునిగిపోతాడు. కనుకనే జీవితం ఎంత బరువుగా వున్నా తేలిగ్గా నెట్టుకొస్తున్నాడు.

సుబ్బారావు మొదట్లో పెళ్ళి చేసుకోవాలంటే చాలా భయంగా వుండేవాడు. పెళ్ళి అనేసరికి ఏదో తెలియని భయం అతని ప్రతి అణువులో ఇంకిపోయి విషంలా ప్రవహించేది. అస్థిరమైన గుమాస్తా గిరి. అక్కయ్యలు ఉండీ గూడా ఒంటరి జీవితం, ఇవి రెండూ చెరో వైపునా బిగించుకున్నవి. ఎప్పుడో తాతయ్యలు సంపాదించిన మేడిపండులాంటి యిల్లు — ఆ ఇంటిని పట్టుకుని గబ్బిలంలా సుబ్బారావు. పెళ్ళిచేసుకోవాలంటే భయం, అందుకే అతని సాహచర్యాన్ని వరించింది. మరో మూల — పెళ్ళి అనేసరికి గతంలో మూలమూలలో తాను ఊహించుకున్న తియ్యటి రంగుల కలలన్నీ గుర్తువచ్చి గుండెలో ముళ్ళు గుచ్చుకునేవి.

ఇలాంటి మానసిక పరిస్థితిలో మూడేళ్ళు గడిపాడు సుబ్బారావు. జరిగిపోయినదాన్ని పూర్తిగా మరిచిపోయి మళ్ళీ చదువు కొనసాగించాలనుకున్నాడు. చదువు, పరీక్షలు అనేసరికి మళ్ళీ గతమే గుర్తు వచ్చేది. పరీక్షలముందు చనిపోయిన ... కళ్ళల్లో కనిపించేవాడు. గిర్రున కళ్ళు తిరిగేవి. మనసు శూన్యమై ...

... పడుతున్న అతని జీవితంలో ... రోజున ఒక ఆసామీ దేవుడిలా ప్రవేశించాడు.

'నన్ను మరిచిపోయావన్నట్టూ సుబ్బా

# నడక నేర్పినవాడు

రావ్! మీ అమ్మ నాకు...' అంటూ పెద్ద చేంతాడంత బాంధవ్యం వర్ణించి —'నేను నీకు మామయ్యని.' అని తేల్చాడు. అయన్నెప్పుడూ చూసిన గుర్తు లేదు సుబ్బారావుకి. ఐనా గౌరవించాడు. ఆయన కూతురే కమల. పెళ్ళి చూపులకి అయిష్టంగానే వెళ్ళాడు సుబ్బారావు. కమల ఆ రోజూ ఎందుకో నవ్వింది. ఆ నవ్వు అతని శరీరం నిండా తియ్యటి బాధని రగిలించింది. ఆ నవ్వు, నవ్వేప్పుడు బుగ్గల్లో సొట్టలు, కళ్ళల్లో మెరుపులు సుబ్బారావు హృదయాన్ని పూలమాలికలతో బంధించాయి. వివాహ విషయంలో పూర్వం అతనికి ఉండే అభిప్రాయాలన్నీ పటాపంచలై ఎగిరిపోయాయి.

సుబ్బారావు, కమల చప్పుడు కాకుండా దంపతులయ్యారు.

కమల మంచితనం అతనికి చాలా త్వరలోనే తెలిసింది. బీదరికంలో పుట్టి, బీదరికంలోనే పెరగడంచేత అతని నిస్సహాయతను అర్థం చేసుకుని సానుభూతి చూపి, ఓదార్చి, లాలించేశక్తి ఆమెకు సహజంగానే వచ్చింది. కష్టంగా జీవించడం, హాయిగా నవ్వుకోడం ఆమెదగ్గరే అతను నేర్చుకున్నాడు.

దీపానికీ వెలుగుకీ వున్న అనుబంధం లాగ వాళ్ళిద్దరూ కలిసి ముందుకు నడుస్తున్నారు.

సంవత్సరాలు తరిగిపోయాయి పిల్లలు పుట్టారు వాళ్ళు చిక్కిపోయారు. వాళ్ళ మధ్య ప్రేమ నీటి బొట్టంత కూడా తరిగిపోలేదు.

* * *

సుబ్బారావు, తనకి తెలియకుండానే రెండో మైలురాయి దాటిపోయాడు. నెమ్మదిగా నడుస్తున్నాడు. కాళ్ళు పీకస పడ్డాయి.

వెన్నెలని తింటున్న రాత్రి మత్తుగా వుంది. రోడ్డుకి అటూ యిటూ వున్న పొదల్లోంచి మిణుగురు పురుగులు మెరుస్తూ విచిత్రంగా భయపెడుతున్నాయి. కీచురాళ్ళు అపస్వర సంగీతాన్ని వినిపిస్తున్నాయి. ఎక్కడో దూరంగా నక్కలు, ఆకాశం ఎగిరిపోయేలాగ రహస్యాలు మాట్లాడుకుంటున్నాయి. పరిసరాల ప్రభావం అతనిమీద లేదు. తన ఆలోచనలతో తాను నడిచిపోతున్నాడు.

పదిగజాల దూరంలో — వెన్నెట్లో — తెల్లగా మెరుస్తూ ఒక కారు కనిపించింది సుబ్బారావుకి. ఏవో అస్పష్టంగా మాటలు వినిపిస్తున్నాయి. ఆ కారు ఎందుకో అక్కడ ఆగివుంది. అటు వెళ్తున్నాదో, ఇటు వస్తున్నదో...? ఆతను ఇంకో నాలుగు అడుగులు వేశాడు బాగా దగ్గరకు వచ్చాడు. కారుని పరిశీలనగా చూసేసరికి ఇంక ఒక్క అడుగు ముందుకు వెయ్యలేకపోయాడు. ఆ కారు విశ్వపతిది! ఇక్కడ ఎందుకాగిందో...? ఎవరితో కొంతసేపు ఆగి, వెన్నెలను అనుభవిస్తున్నారేమో...?

నుదుటిమీది జుత్తును పైకి తోసుకుని మామూలుగా నడక సాగించాడు సుబ్బారావు కారును దాటిపోతూ యథాలాపంగా అటువైపు చూశాడు. బోనెట్ మీద నిస్సత్తువగా చెయ్యి ఆనుకుని విశ్వపతి నిలబడ్డాడు. కారు చక్రం వైపు చూస్తున్నాడు.

'ఏమండీ ఇప్పుడేం చేద్దాం? ఈ అడవిలో మీకు భయంగా లేదూ?' అని ప్రక్కనే నిలబడిన పద్మ కంఠం వినిపించింది. విశ్వపతి జవాబు చెప్పలేదు. చక్రందగ్గర కూలబడి దీక్షగా చూడసాగాడు. 'కారు చుట్టూ ప్రదక్షిణాలు చేసి అరగంటనుంచీ చూస్తున్నారు! ఎంతసేపు ఇంకా అలా చూస్తారు బాబూ నాకు చాలా భయంగా వుంది' పద్మ అంటూంది.

సుబ్బారావు వాళ్ళని దాటి అప్పటికే పది అడుగులు వెళ్ళిపోయాడు.

అప్పుడే ఆమె అతన్ని చూసినట్టుంది —నెమ్మది అంది— 'ఏమండీ, ఎవరో వెళ్ళిపోతున్నారు. పిలిచి సహాయం అడగండి.'

విశ్వపతి లేచాడు. చేతులు దులుపుకున్నాడు. 'లాభం లేదు. ఇప్పట్లో ఇది నడవదు. ఇప్పుడేం చెయ్యాలి?' తనలో తను అనుకున్నట్టుగా అన్నాడు.

'బాగుంది. మళ్ళీ నన్నే అడుగుతున్నారా! చుట్టూ చూడండి. వెన్నెల వున్నా ఎంత చీకటో! ఎవరో వెళ్ళ

'...తున్నారు పిలవకండి.'

విశ్వపతి చుట్టూ చూశాడు. అతని కళ్ళకి అంతా చీకటిగానే కనిపిస్తోంది. సార్ధచెయ్యి గట్టిగా పట్టుకున్నాడు. వెంటనే వొదిలిపెట్టేశాడు.

'ఏమోయ్ ... ఇదిగో, మిమ్మల్నే ... ఒక్క నిముషం ఆగండి.' చప్పట్లు కొడుతూ పిలిచాడు విశ్వపతి.

సుబ్బారావు వెనక్కి తిరక్కుండా వెళ్ళిపోదామనుకున్నాడు. రెండడుగులు వేశాడు. విశ్వపతి గొంతుకతోపాటు వెనకవెంపు వేగంగా చెప్పులు చప్పుడౌతున్నాయి.

ఆగి వెనక్కి తిరిగి చూశాడు సుబ్బారావు. విశ్వపతి చకచకా సమీపించాడు. తను పిలిచింది సుబ్బారావునని తెలుసుకుని విశ్వపతి కొన్నిక్షణాలు రాతిబొమ్మగా నిలబడిపోయాడు. ఆ ప్పటికి పద్మకూడా అక్కడికి వచ్చేసింది.

'ఎందుకు పిలిచారు?' నిర్వికారంగా అడిగాడు సుబ్బారావు.

విశ్వపతి తేరుకున్నాడు. 'అహా...అది...అదికాదు సుబ్బారావ్ — మా కారు టైరు బరస్టయింది. అంచేత మేమక్కడ నిలబడ్డాం.' గొంతు తడబడింది. మాట్లాడటానికి చాలా యాతన పడుతున్నట్లు సుబ్బారావు గ్రహించాడు.

'ఎటొచ్చీ—ఏం చెయ్యాలో తోచడంలేదు సుబ్బారావ్. కారులో 'స్పేరు' వెయ్యడం మరిచిపోయి వొచ్చాడు డ్రైవరు వెధవ. ఇప్పుడెలాగ? టైరు ఉంటేనే గాని కారు కదలదు. ఆ వెధవ ఎన్నిపాట్లు పెట్టాడో చూడు మమ్మల్ని. ఇప్పుడేం చెయ్యడం? అబ్బ! ఎంత చీకటిగా వుందో! కదూ?' అనేసి దిక్కులు చూస్తూ నిలబడ్డాడు విశ్వపతి.

'క్షమించండి నాకు కార్ల మెకానిజం అస్సలు తెలియదు. నేను మీకేం సహాయపడగలను?' ప్రశాంతంగా సుబ్బారావు అడిగాడు.

'అదికాదండీ—రేపు టైరుతో సహా డ్రైవరొస్తేనే గాని కారు ఇంక కదలదు ఇక్కడ, ఇప్పుడు ... ' పద్మ అంటూ అంటూ చటుక్కున ఆగిపోయింది. పరాయి పురుషుడితో మాట్లాడేసినందుకు భర్త ఏమనుకుంటాడో అని కాబోలు భయం భయంగా చూసింది.

'జాను—జాను' అన్నాడు విశ్వపతి. గుండెలు మూసుకున్నాడు. అతని కళ్ళలో కోపం లేదు.

'ఇంకేమీ మార్గంలేదంటారా?' సుబ్బారావు అడిగాడు.

విశ్వపతి మౌనంగా తల ఆడించాడు.

సుబ్బారావు ఒక్క నిముషం ఆలోచించాడు.

'మీరు ఏమీ అనుకోకపోతే ఒక్కటే మార్గంవుంది. అంతకుమించి నేను మీకేమీ సహాయపడలేను. మీది చాలా ఎత్తయిన లోకం—మాది చాలా దిగువన బురదలో వున్న లోకం. మీకు కష్టంగానే ఉండవచ్చు కాని తప్పదు. కావాలంటే నాతోపాటు నడవండి. వినే ఓపిక ఉంటే మా లోకాన్ని గురించి కాలక్షేపంగా చెబుతాను. వీలైతే సానుభూతి చూపిద్దురుగాని—తెల్లవారేలోపున యింటికి వెళ్ళిపోవొచ్చు. లేదంటే ఉదయంవరకూ తలుపులు వేసుకొని కార్లోనే పడుకోండి. మీ డ్రైవర్ని ప్రొద్దుటే పంపుతాను.' అన్నాడు సుబ్బారావు.

కాసేపు అంతటా నిశ్శబ్దం.

విశ్వపతి భార్య ముఖంలోకి ఒకసారి చూశాడు. చుట్టూ ఉన్న చీకట్లోకి చూశాడు. కీచురాళ్ళ అరుపులు వినలేక అన్నాడు. ఆ అడివిలో కర్ర త్యాని దూరంగా, భయానికి దగ్గరగా ఉండటంకంటె సుబ్బారావుతోపాటు నడవడమే అతనికి బాగుంటుందనిపించింది కాబోలు!

'పద్మా—నువ్వు నడవగలవా?' అడిగాడు.

'ఓ—పదిమైళ్ళయినా నడుస్తాను.'

ఒకరితో ఒకరు మాట్లాడకుండా ముగ్గురూ నడుస్తున్నారు. కారు, మా... కమ్మలా అక్కడే స్థిరపడిపోయింది.

'హమ్మయ్య—ఇప్పుడు చాలా హాయిగా వుంది' అంది పద్మ.

మళ్ళీ ఐదు నిముషాలవరకూ ఎవ్వరూ మాట్లాడలేదు.

'వెన్నెల బాగుంది కదూ!' అంది పద్మ మళ్ళీ.

'ఊఁ.' అని మాత్రం అన్నాడు' చేతులు వెనక్కి పెట్టుకుని నడుస్తున్నాడు.

ముగ్గురూ నడుస్తున్నారు.

కథ ఎలా మొదలుపెట్టాలో ఆలోచిస్తున్నాడు సుబ్బారావు. అతని మనస్సులో వెన్నెల చాలా తియ్యగా కురుస్తూంది.

విశ్వపతికి ఈ వెన్నెల గమ్యం చేరుకున్నాక ఎలా ఉంటుందో మరి!

ఊరగాయలూ గుణాలూ!

# కోడి మాంసము

కూత పెట్టకుండా వుండే యీడుగల కోడిపుంజు మాంసంచాలా శ్రేష్ఠమయినది. శుభ్రమైన రక్తాన్ని పుట్టిస్తుంది. శరీరంలోని ఉష్ణాన్ని క్రమపరుస్తుంది. నీరసంగా వుండేవారికి, ఉష్ణతత్వం గల వారికి యిది అనుకూలమయినది. మంచి యౌవ్వనంలో వుండే కోడిపుంజుమాంసం అధికశక్తి నిస్తుంది. బుద్ధి బలాన్ని అభివృద్ధి చేస్తుంది. వీర్యాన్ని పెంపొందిస్తుంది. కాల్చిన మాంసం దగ్గుగల వారికి మేలు చేస్తుంది. మట్టిని తినాలనే వాంఛను పోగొడుతుంది. వాతతత్వం గల వారికి అనుకూలంగా వుంటుంది. ముదిరిన కోడిపుంజు మాంసం బాగా కాక చేస్తుంది. శ్లేష్మాన్ని, పైత్యాన్ని హెచ్చిస్తుంది. కాక తత్వం గలవారికి ఒంటి పార్శ్వనొప్పి కల్గిస్తుంది.

బాగుగా వండిన కోడిపెట్ట మాంసం చమురు కలిగి రుచిగా గురుత్వంగా వుంటుంది. వాత శ్లేష్మాలను విడగొడుతుంది. వీర్యపుష్టిని, బలాన్ని చేకూరుస్తుంది నేత్రరోగులకు మేలు చేస్తుంది. మంచి రక్తాన్ని పుట్టిస్తుంది. ఇంద్రియాన్ని బాగా ఉత్పత్తి చేస్తుంది. బాగా ఉడకకపోతే యిందుకు వ్యతిరేక గుణాల నిస్తుంది. ముసలికోడిపెట్ట మాంసం కడుపును మృదువు పరుస్తుంది. కడుపునొప్పి, శూలలను ఉపశమింపజేస్తుంది.

కోడి పొరగొట్టని 'పిల్లల మాంసం' కాయిలా పడి లేచిన వారికి, నీరసపడ్డ వారికి, విశేషపైత్యమున్న వారికి, జ్వరమున్న వారికి మేలు చేస్తుంది. సంతానయోగ్యతకల్గ జేస్తుంది.

ముదురు కోడిపెట్ట మాంసం కా... చేస్తుంది. దగ్గును, శ్వాసను హెచ్చిస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు:—1. ...లును 2. సికింజిబీను 3. సిరికా

— సేకరణ ఆకుండి నారాయణమూర్తి